ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 04.05.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్మూ కశ్మీర్ లోని పహల్గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి నేపధ్యంలో భారత ఓడరేవుల్లోకి – పాకిస్తాన్ నౌకల ప్రవేశాన్ని మన దేశం నిషేదించింది.

2. ఆఫ్రికా దేశాలతో పరస్పర ప్రయోజనకర , సుస్థిర భాగస్వామ్యానికి భారత్ కట్టుబడి ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

3. ముంబైలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రపంచ దృశ్య , శ్రవణ వినోద సదస్సు - వేవ్స్ ఈరోజు ముగుస్తుంది.

4. ఈ ఏటి 'ఖేలో ఇండియా' యువజన క్రీడలు ఈరోజు బీహార్ లో ప్రారంభమవుతాయి.

**PAK-BAN SHIPS**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి నేపధ్యంలో భారత ఓడరేవుల్లోకి – పాకిస్తాన్ నౌకల ప్రవేశాన్ని మన దేశం నిషేదించింది. అలాగే భారత ఓడలు పాకిస్తాన్ ఓడరేవులను వెళ్లడాన్ని కూడా నిషేదించింది. పాకిస్తాన్ జెండాను కలిగి ఉన్న ఏ ఓడను కూడా భారతీయ ఓడరేవును చేరుకోవడానికి అనుమతించరాదని షిప్పింగ్ డైరెక్టరేట్ జనరల్ - డిజిఎస్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇది తక్షణమే అమలులోకి వస్తుందని, తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేంత వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని డిజిఎస్ తెలిపింది. గతంలో

పాకిస్తాన్ నుంచి అన్ని వస్తువులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడంపై నిషేధాన్ని అలాగే పాకిస్తాన్ నుంచి వచ్చే అన్ని పోస్టల్ సేవలను కూడా భారత్ నిలిపి వేసిన సంగతి తెలిసిందే.

NSD

**PREZ-ANGOLA**

అన్ని ఆఫ్రికా దేశాలతో పరస్పర ప్రయోజకరమైన, స్థిరమైన భాగస్వామ్యం ఏర్పరచుకునేందుకు భారత్ కట్టుబడి ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. నిన్న రాష్ట్రపతి భవన్ లో అంగోలా దేశాధ్యక్షుడు జోవో లోరెంకో ను కలుసుకున్నారు. ఆయన గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముర్ము... అంగోలాతో సహా ఆఫ్రికా దేశాలతో భారత్ ప్రత్యేక స్నేహ భావాన్ని కలిగి ఉంటుందని అన్నారు. ఆఫ్రికాలో శాంతి భద్రతలు స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో అంగోలా చేసిన కృషిని ముర్ము ప్రశంసించారు. ఉగ్రవాదం మానవాళి ఎదుర్కొంటున్న విపత్తు అని, అది ఏ రూపంలో ఉన్నా నిస్సందేహంగా ఖండించాలని అన్నారు. పహల్గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో అంగోలా అధ్యక్షుడు లోరెంకో సానుభూతిని, మద్దతును వ్యక్తం చేయడాన్ని రాష్ట్రపతి అభినందించారు. తమ రెండు దేశాల పురోగతి, శ్రేయస్సు మాత్రమే కాకుండా ప్రపంచ దక్షిణ ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పని చేయడం కొనసాగించాలని ఇరువురు నేతలు అంగీకరించారు.

NSD

**SHAH-REVIEW MEET**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన - జాతీయ సహకార ఎగుమతుల సంస్థ NCEL, జాతీయ సహకార సేంద్రీయ సంస్థ NCOL, భారత బీజ్ సహకారి సమితి సంస్థ BBSSL సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ అమిత్ షా... ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో – సహకార ఎగుమతులు, సేంద్రీయ ఎరువులు, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ మూడు జాతీయ సహకార సంస్థలు 2023లో

స్థాపించినట్లు తెలిపారు. మన దేశం నుండి ప్రస్తుతం ఎగుమతి చేయని మూడు కొత్త నిర్దిష్ట ఉత్పత్తులపై దృష్టి సారించి NCEL కి 2 లక్షల కోట్ల రూపాయల ఎగుమతుల లక్ష్యాన్ని నిర్దేషించారని, అలాగే సహకార సంస్థల నుంచి వచ్చే అన్ని ఎగుమతులు NCEL ద్వారా జరగాలని, 20 నుండి 30 వేల కోట్ల రూపాయల టర్నోవర్ సాధించాలని, పన్నులు, నిర్వహణ ఖర్చులు పోగా, నికర లాభాలు సహకార సంస్థలకు తిరిగి రావాలని సూచించారు. పప్పు ధాన్యాల దిగుమతుల కోసం ఆఫ్రికా, మయన్మార్ లలో NCEL కార్యాలయాలు ఏర్పాటు చేయాలని అమిత్ షా సూచించారు. సంస్థ సభ్యులు అంతర్జాతీయ డిమాండ్ ను అర్థం చేసుకుని సరఫరా సామర్థ్యాలు పెంపొందించుకునేందుకు ఒక ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించాలని కూడా అమిత్ షా ప్రతిపాదించారు.

NSD

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**WAVES SUMMIT- LAST DAY**

ముంబైలో జరుగుతున్న దృశ్య, శ్రవణ వినోద సదస్సు వేవ్స్ 2025 చివరి రోజైన ఈరోజు చిత్ర నిర్మాణం, సాంస్కృతిక కార్యక్రమాలపై మాస్టర్ క్లాస్ లు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. గురువారం ప్రారంభమైన నాలుగు రోజుల ఈ సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. అనుసంధాన సృజనాత్మకత - అనుసంధాన దేశాలు అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సు భారతదేశాన్ని మీడియా, వినోదం, డిజిటల్ ఆవిష్కరణలకు అంతర్జాతీయ కేంద్రంగా నిలిపేందుకు సిద్ధంగా ఉంది. ఈ సదస్సులో 90 కి పైగా దేశాల నుంచి 10 వేల మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటున్నారు.

NSD

**IMD WEATHER**

ఒడిస్సాలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే బీహార్, జార్ఖండ్, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్, సిక్కిం లలో ఈరోజు, మధ్యప్రదేశ్, విదర్భ, చత్తీస్ గడ్ లలో మంగళవారం వరకు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా ఆ శాఖ పేర్కొంది. పశ్చిమ బెంగాల్, ఉత్తర, దక్షిణ 24 పరగణాలు, కోల్ కతా, ఉత్తర బెంగాల్ లోని అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండి పేర్కొంది. మే 9 వరకు దేశ ఈశాన్య ప్రాంతంలోను ఇవే పరిస్థితులు నెలకొంటాయని అంచనా వేసింది. ఇక దక్షిణ భారతదేశంలో రానున్న ఏడు రోజుల పాటు కర్ణాటక, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, తెలంగాణ, రాయలసీమ, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ లలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**KHELO INDIA GAMES**

2025 ఖేలో ఇండియా యువజన క్రీడలు ఈరోజు బీహార్ లోని 5 నగరాల్లో ప్రారంభమవుతాయి. ఈ నగరాలు పాట్నా, రాజ్ గిర్, గయా, భాగల్ పూర్, బెగుసరై. కాగా, ఎంపిక చేసిన పోటీలు న్యూఢిల్లీలో జరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఖేలో ఇండియా 7వ సంచిక పోటీల్లో దాదాపు 5 వేల మంది అథ్లెట్లు పాల్గొంటారని భావిస్తున్నారు. సర్వీసెస్ జట్టుతో పాటు మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 28 క్రీడా విభాగాల్లో అథ్లెట్లు పోటీ పడతారు. షూటింగ్, జిమ్నాస్టిక్స్, ట్రాక్ సైక్లిలింగ్ న్యూఢిల్లీలో జరుగుతాయి. మిగతా క్రీడా పోటీలు బీహార్ లో జరుగుతాయి. అధికారిక ప్రారంభోత్సవం ఈరోజు పాట్నా లోని పాటలిపుత్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరుగుతుంది. ఈరోజు విలువిద్య, కబడ్డీ, వాలీబాల్ మ్యాచ్ లు ప్రారంభమవుతాయి. బీహార్ లో రేపటి నుంచి ఈనెల 15 వరకు న్యూఢిల్లీతో సహా ఆరు నగరాల్లో ఈ క్రీడా పోటీలు జరుగుతాయి.

NSD

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గత రాత్రి ఎం. చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్‌స్ ను రెండు పరుగుల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్లకు 213 పరుగులు చేసింది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 211 పరుగులు చేసింది. ఆయుష్ మాత్రే 48 బంతుల్లో 94 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు , రవీంద్ర జడేజా 45 బంతుల్లో 77 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ ఓటమితో చెన్నై ప్లేఆఫ్ రేసు నుండి నిష్క్రమించింది.

కాగా, ఈరోజు ఐపిఎల్ లో రెండు మ్యాచ్‌లు జరుగుతాయి. కోల్‌కతా లోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే మొదటి మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు, రాజస్థాన్ రాయల్‌స్ జట్టు తో తలపడనుంది. మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటల 30 నిమి,లకు ప్రారంభమవతుంది. అలాగే మరో మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ధర్మశాల, హిమాచల్ ప్రదేశ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్‌స్‌తో తలపడతుంది.

NSD

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

## PAKISTAN SHIP IMPORT BAN

In the wake of the recent terrorist attack in Pahalgam, India has banned the entry of Pakistani ships at Indian ports. It has also prohibited Indian ships from visiting Pakistani ports. Directorate General of Shipping, in a statement said, that any ship bearing the flag of Pakistan shall not be allowed to visit any Indian port. It also said that Indian Flag ships will also not visit any ports of Pakistan. The DGS said that the restrictions have been put in place with immediate effect and till further order. The decision

has been taken to ensure safety of Indian assets, cargo and connected infrastructure, in public interest and for the interest of Indian shipping. It added that any exemption or dispensation from this order shall be examined and decided on case to case basis.

Earlier, India also banned direct or indirect import of all goods from Pakistan with immediate effect. India has also suspended all postal services to and from Pakistan.

**SHUKLA MP-I 04.05.2025**

**PREZ-ANGOLA**

President Droupadi Murmu has said that India is committed to mutually beneficial and sustainable partnership with all african countries. President Murmu met President of Angola Joao Lourenco at Rashtrapati Bhavan and hosted a banquet in his honour. The President said, India shares a special friendship with African countries, including Angola. She appreciated the important role played by Angola in promoting peace, security and stability in Africa. President Murmu also said, terrorism continues to be a scourge facing humanity and it should be unequivocally condemned in all its forms and manifestations. She appreciated President Lourenco's strong expression of sympathy and support in the wake of the recent terrorist attack in Pahalgam, Jammu and Kashmir. During the meeting both the leaders agreed that India and Angola should continue to work together, not only for the progress and well-being of the people of our two countries, but for the wider Global South.

**CB/AKSHIT/0550**

**SHUKLA MP-I 04.05.2025**

**SHAH-REVIEW MEET**

Union Home Minister Amit Shah chaired a high-level review meeting in New Delhi to assess the progress of National Cooperative Exports Limited, NCEL, National Cooperative Organics Limited, NCOL, and Bharatiya Beej Sahkari Samiti Ltd, BBSSL.

Addressing the meeting, Mr. Shah stated that under the leadership of Prime Minister Narendra Modi, the three national cooperative institutions were established in 2023 with the aim of serving as umbrella organizations for cooperative exports, organic production, and the promotion of quality seeds. He emphasized that these initiatives are being operated under the 'Whole of the Government' approach, in collaboration with the concerned

Ministries, Departments, and Agencies.

The Home Minister set an ambitious target of two lakh crore rupees in exports for NCEL, focusing on three new and specific products that are not currently being exported from India. He also directed that all exports from cooperative institutions be routed through NCEL, projecting a turnover of twenty to thirty thousand crore rupees, with net profits after taxes and operating costs returning to the cooperatives.

Mr. Shah further suggested establishing NCEL offices in Africa and Myanmar for pulses imports and proposed the development of a dedicated website to help cooperative members understand global demand and share their supply capacities.

**CB/BHANU/0357**

**SHUKLA MP-I 04.05.2025**

**WAVES SUMMIT- LAST DAY**

Master Classes on Film making and Cultural events will be the main attraction on the last day of World Audio Visual Entertainment Summit (WAVES) 2025 in Mumbai today. The four-day summit which began on Thursday was inaugurated by Prime Minister Narendra Modi. The summit with the tagline 'Connecting Creators, Connecting Countries' is poised to position India as a global hub for media, entertainment, and digital innovation. The summit is witnessing participation from over 90 countries, with more than ten thousand delegates. Now we go live to our correspondent Adarsh, covering the WAVES summit.

**Question -1 Adarsh, what will be the major highlights during the last day of WAVES summit.**

**CB/DIPENDRA/ADARSH/MUMBAI/MAIL/0340**

**SHUKLA MP-II 04.05.2025**

**KHELO INDIA GAMES**

Khelo India Youth Games 2025 will kick off today across five cities in Bihar. These cities are Patna, Rajgir, Gaya, Bhagalpur, and Begusarai. The select events will be held in New Delhi. Around 5,000 athletes are expected to compete in the 7th edition of this flagship event under the Indian government's Khelo India initiative. Athletes from all 36 states and Union Territories, along with the Services team, will compete across 28 sports, with esports also featured as a demonstration event. New Delhi will host shooting, gymnastics, and track cycling, while the remaining events will

take place in Bihar. The Games will officially begin with the Opening Ceremony at the Patliputra Sports Complex in Patna today, with archery, Kabaddi, and volleyball matches starting the same day. Talking to Akashvani News, Bihar State Sports Authority (BSSA) DG Ravindran Shankaran said the inaugural event will be full of grandeur and it will be at par with the Olympics. According to the BSSA DG, the Mahakubh mega sporting event will witness the rise of new sporting talents from rural regions. He said it will provide exposure to youth from all over the country. Games will be organized in Bihar from tomorrow to 15th of this month across six cities including New Delhi.

**CB/BAIG/NET/DHARMENDRA/0408**

**SHUKLA MP-II 04.05.2025**

**IPL CRICKET**

In IPL Cricket, hosts Royal Challengers Bengaluru narrowly defeated Chennai Super Kings by two runs at the M. Chinnaswamy Stadium last night. Batting first, Royal Challengers Bengaluru posted a commanding total of 213 for 5 in 20 overs, powered by Romario Shepherd's explosive 14-ball fifty, the second-fastest in IPL history. Matheesha Pathirana picked up three wickets for Chennai. Chasing the target, Chennai Super Kings finished with 211 for 5 in 20 overs. Ayush Mhatre top-scored with 94 off 48 balls, while Ravindra Jadeja remained unbeaten on 77 off 45 balls. For Bengaluru, Lungi Ngidi scalped three wickets. Shepherd has been named player of the match for his fastest unbeaten 53 off 14 balls. With this win, Bengaluru are now one steps closer to the playoffs, securing 16 points, while Chennai were already eliminated from the playoff race earlier this match.

In today's fixtures, hosts Kolkata Knight Riders will take on Rajasthan Royals at the Eden Gardens at 3:30 PM, while in the evening, Punjab Kings will face Lucknow Super Giants as Dharamsala, Himachal Pradesh at 7:30 PM.

**CB/BAIG/NET/0417**

**SHUKLA MP-I 04.05.2025**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall in Odisha today. Met Department predicted moderate rainfall accompanied with thunderstorm, lightning and gusty winds in Bihar, Jharkhand, Odisha,

West Bengal and Sikkim today and Madhya Pradesh, Vidarbha and Chhattisgarh till Tuesday. All districts of West Bengal will receive scattered rainfall with thunderstorms today. North 24 Parganas, South 24 Parganas, Kolkata and adjoining districts will experience rainfall with thunderstorms today. Scattered rainfalls with thunderstorms are likely in all districts of north Bengal today.

The weather department also forecast similar conditions over Northwest and Northeast India till the 9th of May. In Southern India, moderate rainfall accompanied with thunderstorm, lightning and strong winds speed are likely over Karnataka, Coastal Andhra Pradesh, Yanam, Telangana, Rayalaseema, Kerala and Mahe for the next seven days. Thunderstorm, lightning with strong winds and rain will also prevail over Tamil Nadu, Puducherry and Karaikal during next 7 days.

**CB/BHANU/KALYAN LAHA/KOLKATA/MAIL/0458**